18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 23 మార్చి 2025 | పేజీలు 10

# 25న కల్యాణ వేంకటేశ్వరస్వామికి పుష్పయాగం

## మార్చి 24 అంకురార్పణ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో మార్చి 25వ తేదీన శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగనుంది. ఇందుకోసం మార్చి 24వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు. ఆలయంలో ఫిబ్రవరి 18 నుంచి 26వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగిన విషయం తెలిసిందే. బ్రహ్మోత్సవాల్లో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. ఇందులో భాగంగా మార్చి 25న ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.

ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. శ్రీవారి పుష్పయాగాన్ని పురస్కరించుకుని మార్చి 25న స్వర్ణ పుష్పార్చన, నిత్య కల్యాణోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది.

# కాయ్.. రాజా కాయ్..

### ప్రారంభమైన ఐపీఎల్ క్రికెట్ సీజన్






**పరుగు... పరుగుకు బెట్టింగ్..**

**బెట్టింగ్ పట్ల ఆసక్తి చెబుతున్న యువత, క్రికెట్ అభిమానులు**

**క్రికెట్ అభిమానుల కోసం హొటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లలో ఎల్‌ఈడి స్క్రీన్లు**

**పోలీసు లారా నిఘా పెట్టండి**

**యువత, క్రికెట్ అభిమానులు, బెట్టింగ్ రాయుళ్లు ఐపీఎల్-18 సీజన్ కోసం ఎదురుచూస్తున్న వారందరికీ 65 రోజుల పండుగ రానే వచ్చింది. శనివారం ఈడెన్ గార్డెన్స్‌లో ఐపీఎల్ సీజన్ 18 క్రికెట్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు, క్రికెట్ ప్రియులు, యువతలో కోలాహలం నెలకొంది. మొదటిరోజు కలకత్తా, బెంగళూరు జట్ల మధ్య పోటీ జరగనుంది. ఈ 65 రోజులు పాటు జరిగే ఐపీఎల్ మ్యాచ్లలో మొత్తం 10 జట్లు తలపడనున్నాయి.**

**తిరుపతి, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** క్రికెట్ మ్యాచ్ ప్రారంభం కాక ముందే బాగా ఆడే టీంలను బట్టి బెట్టింగ్ యాప్ రేటింగ్ పెడతారు. యాప్‌లో చూపించే రేటింగ్ ప్రకారం పందేలు కాస్తారు. ఒక ఓవర్లో ఇన్ని పరుగులు తీయలేరు.. తీస్తారు. ఫలానా బ్యాట్స్‌మెన్ ఎన్ని పరుగులు తీస్తాడు. ఎన్ని ఓవర్లలో ఎంత స్కోర్ చేస్తాడు.. ఇలా ఫ్యాన్స్‌లు ఆడుకునే అవకాశం ఇస్తారు. దీంతో మ్యాచ్ ఆరంభం నుంచి ముగిసే వరకు ప్రతిదానిపై పందేలకు క్రికెట్ అభిమానులు సిద్ధమయ్యారు.

**హొటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లలో భారీ ఎల్‌ఈడీ స్క్రీన్లు..** క్రికెట్ అభిమానుల కోసం జిల్లాలోని క్రికెట్ అభిమానులను యువతను ఆకట్టుకునేందుకు హొటళ్లలో

మిగతా 8లో

# యంత్రాలతో మరింత మెరుగ్గా పారిశుధ్య పనులు

## కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు యంత్రాలను వినియోగిస్తున్నామని నగర పాలకసంస్థకమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. శనివారం ఉదయం ఒకటవ వార్డులోని తిరుమల రెడ్డి నగర్, గోదాదేవి మార్గం తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి నూతనంగా కొనుగోలు చేసిన స్విపింగ్ యంత్రాలతో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టేందుకు రెండు స్వీపింగ్ యంత్రాలు కొనుగోలు చేశామన్నారు. గ్యాస్‌తో నడిచే మూడు ఆటోలను ఏజి అండ్ పి సంస్థ విరాళంగా ఇచ్చారన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లు తదితర ప్రాంతాల్లో స్వీపింగ్ యంత్రాల ద్వారా త్వరగా స్వీప్ చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజూ ఇంటింటికీ చెత్త వాహనం వెళ్లేలా ప్రత్యేక అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కాలువల్లో, రోడ్లపైన చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్త నిలిచిపోకుండా తగుచర్యలు చేపట్టాలన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎస్‌ఈ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపి మహాపాత్ర, రెవెన్యూ అధికారి సేతుమాధవ్, డీఈ రమణ, మధు, ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి ఉన్నారు.



# బడుగు, బలహీన వర్గాలపై రెచ్చిపోతున్న క్వారీ యాజమాన్యం

**వెనుకబడిన కులాల భూమినీ ఆక్రమించుకొని అక్రమంగా గ్రావెల్ మట్టిని నడుపుతున్న యాజమాన్యం**

**చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు**

**జిల్లా అధికారులు స్పందించి న్యాయం చేయాలంటూ చెన్నేరి గ్రామస్తులు నిరసన**

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు మండల పరిధిలోని చెన్నేరి గ్రామంలో స్థానికులైన మాదిగా కులాల బలహీన వర్గాలకు చెందిన కౌసల్య, ముద్దు కృష్ణయ్య, పరశురాం, ఓటి బాబు ఇలా పలువురికి చెందిన సర్వే నెంబర్ 87 45లో ఉన్నటు వంటి ఐదు మందికి చెందిన 50 సెంట్లు వంతున 2 ఎకరాల 50 సెంట్లు భూమిని ఆక్రమించుకొని అక్రమంగా గ్రావెల్ మట్టిని తరలిస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్న క్వారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం ఉదయం బాధితులు చిన్నారి క్వారీ వద్ద ధర్నా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరశురామయ్య, కౌసల్య, ఒంటి బాబు, ముద్దుకృష్ణ పలువురు మీడియాతో మాట్లాడుతూ మా భూముల్లో మా అనుమతి లేకుండా రాత్రికి రాత్రులు అక్రమంగా క్వారీయాజమాన్యం తమిళనాడుకు టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని చెప్పారు. మీడియాకు తెలిపారు. బాధితులు ఇదేమిటి అని ప్రశ్నిస్తే మా భూముల్లో మా అనుమతి లేకుండా మట్టి తరలించడం సమంజసం కాదని అడిగితే దౌర్జన్యాలకి దిగుతున్నారని బాధితులు మీడియాతో వాపోయారు. యాజమాన్యం మాపై దౌర్జన్యంకు దిగుతున్నారు దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, జిల్లా కలెక్టర్, జిల్లా మైన్స్, అధికారులు మాకు తగు న్యాయం చేయాలని ఆవేదనతో మీడియా వద్ద వాపోయారు. హోలు దెబ్బతింటాయని గతంలోని ఎమ్మెల్యేకి రెవిన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్లకు తెలపడంతో వారు ఈ ప్రాంతంలో గ్రావెల్ క్వారీ నడవకుండా ఆదేశాలు ఇవ్వడంతో మూసివేసారని మీడియాతో చెప్పారు. మళ్లీ తిరిగి సర్వేనెంబర్



మిగతా 2లో

### తిరుపతి రూరల్‌లో వేడెక్కిన

# క్యాంప్ రాజకీయాలు

## ఈనెల 27న ఎంపీపీ ఎన్నిక

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి రూరల్ మండలంలో ఈనెల 27న ఎంపీపీ ఎన్నిక ఉండడంతో రాజకీయ వేడి పుంజుకున్నది. తిరుపతి రూరల్ మండలంలో 40 ఎంపీటీసీలు ఉండగా, శెట్టిపల్లి కార్పొరేషన్‌లో విలీనం కాగా అది మినహాయించి 39 మంది ఎంపీటీసీలను గత ప్రభుత్వంలో ఎన్నుకోవడం జరిగింది. అయితే పేరుమాల్ పల్లి ఎంపీటీసీగా ఉన్న మోహిత్ రెడ్డి రాజీనామా చేసి గత ఎన్నికల్లో పోటీ చేయడంతో అక్కడ ఎంపీటీసీ పదవి, అదేవిధంగా సాయి నగర్ ఎంపీటీసీ మృతి చెందడంతో ఈ రెండు ఎంపీటీసీ పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో వైఎస్ఆర్ పార్టీ నాయకులు ముందస్తు ఆలోచనలతో గతంలో తన పార్టీకి చెందిన ఎంపీటీసీలను బయట ప్రాంతాలకు తరలించి వారికి ఏ లోటు లేకుండా చూసుకుంటూ ఈనెల 27వ తేదీన జరుగు ఎలక్షన్‌కు తీసుకొని రానున్నారు. అయితే అధికార పార్టీ ఏ వ్యూహాత్మకతతో ఉందో అంతు పట్టడం లేదు.

## యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

**జూనియర్ కాలేజీలు, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీల ఏర్పాటుకు చర్యలు**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**

8లో



## రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.25 (ఆదివారం)

సెహరి : 5.00 (సోమవారం)

# చిన్న కన్నలి రోడ్డు సమస్య పరిష్కారం

### ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు

**తోట్టంబేడు మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్న కన్నలి గ్రామంలో స్మశానానికి వెళ్ళు దారిని కొందరు కొన్ని సంవత్స రాలుగా ఆక్రమించుకుని స్మశానానికి దారి లేకుండా చేయడం జరిగింది. ఈ సమస్యను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి స్థానిక తహసిల్దార్ వారికి క్లస్టర్ ఇంచార్జి మునిరాజా నాయుడుని వెంటనే ఈ స్మశానానికి దారి ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో స్మశానానికి సర్పంచ్. గ్రామస్తులు ఆధ్వర్యంలో దారి ఏర్పాటు చేయడం సంతోషమని గ్రామస్తులు తెలిపారు.



# అధ్యాపక వ్యవస్థకే తలమానికం కునాటి సురేష్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2024వ సంవత్సరం రాష్ట్రస్థాయి గురు బ్రహ్మ అవార్డు అందుకున్న సందర్భంగా కునాటి సురేష్ ని శ్రీకాళహస్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఘనంగా సన్మా నించారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా వ్యవస్థలో ఇటు వంటి అధ్యాపకులు ఉండడం ఎంతో గర్వ కారణం అని కూనాటి సురేష్ మండల స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలలో విద్యాశాఖ మంత్రులు. రాష్ట్రపతి చేతులు మీద ఎన్నో అవార్డులు, పథకాలు, అందుకున్న ఘనత ఒక్క కూనాటి సురేష్‌కి దక్కిందని, ఇటువంటి అధ్యాపకులు శ్రీకాళహస్తిలో పుట్టడం శ్రీకాళహస్తికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీముల్లా. శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, మునిరాజా పాల్గొన్నారు.



# వాటర్ బ్రోచర్ ఆవిష్కరించిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వరల్డ్ వాటర్ డే సందర్భంగా నేటి శనివారం జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ చేతుల మీదుగా కలెక్టరేట్‌లో వాటర్ బ్రోచర్ ఆవిష్క రణ చేశారు. కలెక్టర్ మాట్లాడు తూ నేచురల్ మినరల్ డ్రింకింగ్ వాటర్ (ఎటువంటి కెమికల్, మినరల్స్ కలపకుండా) అందరికి అందుబాటులో ఉండాలని, ప్రజలు ఆరోగ్య కరమైన నీటిని తాగాలని తెలిపారు. అదేవిధంగా ప్రొఫెసర్ అండ్ వాటర్‌ను కనుగొన్న సైంటిస్ట్ అయిన షిహాబుద్దీన్‌ని అభినందించారు. అనంతరం వాటర్ యూనిట్లు పెట్టి మహిళలకు ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లౌడ్ టీమ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ రాజేంద్ర నాథ్ రెడ్డి, ప్రసాద్, ఇంకుబ్యేషన్ కంపెనీ రమేష్ అర్జున్ రాజ్ పాల్గొన్నారు.



# 30న గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది ఆస్థానం

### మార్చి 27న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 30న ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది.ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం 4.30 నుండి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరుగనుంది.

**కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...** గోవిందరాజస్వామి వారి ఆలయంలో మార్చి 27వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. మార్చి 30న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ ఇందులో భాగంగా గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.

# శ్రీకాళహస్తి పట్టణం ఈద్గా పనులు వేగవంతం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ సోదరులు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగ సందర్భంగా గతంలో ఇచ్చిన హామీ మేరకు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పట్టణం ఎంజీఎం స్కూల్ వెనుక ఉన్న ఈద్గను అత్యంత సుందరంగా తీర్చిదిద్దే పనులను చేయిస్తూ మైనారిటీ సోదరులు దగ్గర తండ్రికి తగ్గ తనయుడు అనిపించు కున్నారు. ఈ కార్యక్రమంలో షఫీ, బషీర్, జీలన్, కరీం, అస్మత్, చన్ బాషా, ముజీబ్, మీర్జా, 16వార్డు మీర్జా, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాలపై రెచ్చిపోతున్న క్వారీ యాజమాన్యం

(మొదటిపేజీ తరువాయి)

87, 88, 89 మరికొన్ని సర్వే నెంబర్ల లో తిరిగి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ క్వారీనినడుపుచు మా భూములు ఆక్రమించుకుని మా పైనే దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదనతో చెప్పుకొచ్చారు. వాళ్ళ దౌర్జన్యాలో తట్టుకోలేకనే మా భూములు కాపాడుకునేందుకు మేము మీడియా ముందుకు వచ్చామంటూ చెన్నేరి గ్రామానికి చెందిన అడుగు బలహీనవర్గాల చెందిన వారమని మా భూములు మాకు ఇప్పించాలని ఇప్పటికే అక్రమంగా 10,15 అడుగులు లోతులో మా భూములు తవ్వేసి మా కడుపు కొడుతున్నా రంటూ మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఇప్పటి కైనా స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్, మైన్స్ అధికారులు, రెవెన్యూ అధికారులు తక్షణం స్పందించి మా భూములు మాకు ఇప్పించాలని లేనిపక్షంలో మాకు చావే శరణ్యమంటూ రోధించారు.




# పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష






**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డిఆర్ఓ నరసింహులుతో కలసి జిల్లా కలెక్టర్ శనివారం సమీక్ష నిర్వహించి మాట్లాడుతూ ఈ నెల 25,26 తేదీలలో అమరావతి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్లతో నిర్వహించే సమీక్ష సమావేశానికి జిల్లాకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన 8 పేజీల ఫార్మేట్‌లోనే 2025-26 సంవత్సరానికి వివిధ శాఖలు తయారు చేసిన యాక్షన్ ప్లాన్‌కు సంబంధించి వారు అందజేసిన నివేదికలపై శాఖల వారీగా అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. క్లుప్తంగా పూర్తి సమాచారం ఉండాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ, ప్రేమ్ చంద్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:**

పట్టణ పరిధిలోని గమళ్లపాళెంలో ఉన్న ఓం సాయి రాం వృద్ధాశ్రమంలో నిరాశ్రయలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీకృష్ణ సేవా సమితి దాతృత్వంతో మయూరి శ్యామ్‌యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ వృద్ధులు, వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకొని ఆనందంగా గడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్, కేర్ టేకర్ కళ్యాణి పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వ్యక్తి నారా లోకేష్

### తెలుగుదేశం యువనేత కోబాకు లక్ష్మణ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** యువగళం పాదయాత్రలో విద్యార్థులకు నారా లోకేష్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. ఎన్ని ఆర్థిక కష్టాలు ఉన్నా, జగన్ ఎగ్గొట్టిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడతల వారీగా చెల్లిస్తామని హామీ ఇచ్చిన మంత్రి లోకేష్ ఇచ్చిన మాట ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగించే ప్రజాస్వామ్య స్ఫూర్తిని మీ విధ్వంసపాలనతో బ్రేక్ వేసిన వ్యక్తి నారా లోకేష్ అని తెలుగుదేశం యువ నేత కోబాకు లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2019లో అధికారంలోకి వచ్చిన మీరు గత ప్రభుత్వ బకాయిలు మేమెందుకు చెల్లించాలి అంటూ మొండికేశారు. టిడిపి హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులను నిలిపేశారు. మరికొన్ని ధ్వంసం చేశారు. ఈ నిరంకుశ మనస్తత్వం ప్రజాస్వామ్యానికి ప్రమాదం. మేము అధికారంలోకి వచ్చాం. మా విద్యాశాఖలో మీరు పెట్టి వెళ్లిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 4271 కోట్లు. ఇవి విడతల వారీ చెల్లిస్తామని మాట ఇచ్చాను. ఇప్పటికే ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 788 కోట్లు విడుదల చేసిన మా ప్రభుత్వం తాజాగా రూ.600కోట్లు విడుదల చేసింది. త్వరలో మరో రూ.400కోట్లు విడుదల చేస్తాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, మీరు పెట్టిన బకాయిలు ఆర్థిక భారంగా మారినా, చివరి రూపాయి వరకూ బకాయిలు చెల్లించడం, విద్యార్థులు, తల్లిదండ్రులపై ఎటువంటి ఒత్తిడి లేకుండా చేయడమే చదువుకోవాలని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఇప్పటికి 1388 కోట్లు చెల్లించారు. త్వరలోనే ఇంకో 400 కోట్లు విడుదల విడతలవారీగా పిలుస్తాను విద్యాశాఖ, ఐటి, మానవ వనరుల మంత్రి నారా లోకేష్ తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో అప్పటి విద్య వ్యవస్థను ప్రశ్నిస్తూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువత పక్షాన నిలబడి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఇన్నాళ్లకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థ పరిచాపడుతున్న అనేక సంస్కరణలు చూసి ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థ దేశంలోని అగ్రగామి స్థానంలో నిలుస్తుందని కోబాకు లక్ష్మణ్ తెలియజేశారు.

## విశిష్ట సంఖ్య గుర్తింపు వేగవంతం చేయాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలోని రైతులు విశిష్ట సంఖ్య గుర్తింపు వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ ప్రసాద్ రావు అన్నారు. శనివారం వాకాడు మండలంలోని వాకాడు, నిడి గుర్తి గ్రామ సచివాలయ కేంద్రాలలో రైతుల విశిష్ట గుర్తింపు ప్రక్రియను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వాకాడు మండలం ఇప్పటి వరకు 58శాతం మాత్రమే రైతుల విశిష్ట సంఖ్య గుర్తింపు జరిగిందన్నారు, ఈ నెలకు లోపు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధించిన వ్యవసాయ సిబ్బందికి ఆదేశించారు. ఆయన వెంట జిల్లా సహాయ వ్యవసాయ అధికారి ధనంజయ రెడ్డి, టెక్నికల్ వ్యవసాయ అధికారి హరిత, నాయుడుపేట సహాయ వ్యవసాయ అధికారి సుశేంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి దీప, మండల వ్యవసాయ సహాయకులు లక్ష్మయ్య, సుబ్రహ్మణ్యం, నాగరాజు, రైతులు తదితరులు ఉన్నారు.



## కారు ఢీ.. ఒకరు మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** కారు ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన గుడిపాల మండల నంగమంగళం న్యూ కాలనీ వద్ద జాతీయ రహదారిపరిధిలో శనివారం చోటుచేసుకుంది. గుడిపాల ఎస్సై రామ్మోహన్ కథనం మేరకు చెన్నై నుండి చిత్తూరు వైపు వెళ్తున్న ఏపీ 16 టిఎస్ 3909 టొయోట కారు, చిత్తూరు నుండి చెన్నై వైపు వెళ్తున్న ఏపీ 03పి 2867 టీవీఎస్ ఎక్సల్ ను గట్రాల మిట్ట బస్టాప్ వద్ద ఢీకొనడంతో శేఖర్, సర్గుణ నేషన్ రోడ్డుపై పడి తీవ్రత గాయాలయ్యాయి. వీరిని వెంటనే అంబులెన్స్ ద్వారా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్న తమిళనాడు సేర్కాడుకు చెందిన సర్గుణ నేషన్ మృతి చెందాడు. శేఖర్ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నాడు. డ్రైవర్ నిర్లక్ష్యంగాను అతి వేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



## రోడ్డు ప్రమాదంలో బాలిక మృతి

**నగరి, మేజర్‌న్యూస్:** గుర్తుతెలియని కారు ఢీకొనడంతో బాలిక మృతి చెందగా బాలుడికి తీవ్ర గాయాలు నగరి రూరల్ మండలం వి కే ఆర్. పురం గ్రామం వద్ద రోడ్డు ప్రమాదం ఘటన చోటుచేసుకుంది. తిరుపతి చెన్నై జాతీయ రహదారి పై శనివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో ఎంఎన్.కండ్రిగ ఎస్టీ కాలనీకి చెందిన జి.నోమేశ్వరి (10) అక్కడకక్కడే మృతి చెందింది. ఎంఎన్ గ్రామానికి చెందిన గోపి పిల్లలగా గుర్తింపు. బాలుడు జి.మహేష్ వయసు 14 సంవత్సరాలు తడుకుపేట జడ్పీ హైస్కూల్ నందు 9వ తరగతి చదువుతున్నారు. తల్లి దండ్రులు వికేఆర్.పురంలో కూలీ పని చేస్తున్నారు. తల్లిదండ్రులు వద్దకు వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో ప్రమాదంలో బాలిక మృతి చెందింది. దీంతో ప్రథమ చికిత్స నిమిత్తం బాలుడిని నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాలుడికి తలకి బలమైన గాయం తగలడంతో తీవ్ర రక్తస్రావం అయింది. ప్రస్తుతం పరిస్థితి నిలకడ ఉన్నదని వైద్యులు నిర్ధారించారు. ఢీకొన్న గుర్తుతెలియని కారును సీసీ కెమెరాల ఫుటేజ్‌ను చెక్ చేస్తున్న స్థానిక పోలీస్ శాఖ నగరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ తోడ్పాటు

**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల తోడ్పాటు అందిస్తుందని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కమ్మవారిపాళెం గ్రామంలో గ్రామంలో ఫారం పాండ్ (ఇంకుడు గుంట) నిర్మాణానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్,పెంచలకోన ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తానంకి నానాజీ శంకు స్థాపన చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వాన నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. దీనికితోడు పారం ఫాండ్ రైతులకు ఎంతో ఉపయోగకరమన్నారు. ఐదు నుండి పదెకరాల పొలం ఉండే రైతులకు వర్షాకాలంలో నిల్వ చేసిన నీటిని పంటలకు ఉపయోగించుకోవచ్చన్నారు. ఉపాధి పనుల కింద ప్రభుత్వం తరపున ఫారంపాండ్‌లు నిర్మిస్తోందని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు ఉచ్చూరు వెంకటే శ్వర్లు రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు, జానకిరామి రెడ్డి, వెదనపర్తి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ చిట్టేటి నారాయణ, కార్యదర్శి చిరంజీవి, నాయకులు, గుండాల లీలావతి అన్నం పాల్గొన్నారు.



## పేద మహిళల్లో వెలుగు చంద్రబాబు ధ్యేయం : ఎమ్మెల్యే

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహిళల మోములో చిరునవ్వులు చిందాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పొదుపు పథకం ప్రారంభించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం సబ్ కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పొదుపు మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంఎల్ఏ మాట్లాడుతూ పొదుపును ఒక ఉత్యమంగా తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదన్నారు. పొదుపు సంఘాలను ఏర్పాటు చేసింది మొదలు ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళల అభ్యున్నతికి వివిధ పథకాలు అమలు చేసి వారిలో చిరునవ్వులు చూసినట్లు గుర్తు చేశారు. మహిళల అభివృద్ధికి నిరంతరం పనిచేసే నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. మహిళాభివృద్ధి కోసం రుణాలు మంజూరు చేయడం జరుగుతోందని, మహిళలు ఆయనను గుర్తు పెట్టుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా పొదుపు గ్రూపులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తదితరులతో కలసి పరిశీలించారు. పొదుపు గ్రూపులకు తన చేతుల మీదుగా నగదు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి,మట్టం శ్రావణి,రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, వాకాడు మధుసూదన్‌రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, చిల్లకూరు మండల మహిళా అధ్యక్షురాలు నెల్లటూరు సుప్రజ, వెంకటేశ్వర్లు రాజు, శివకుమార్, పురుషోత్తం రెడ్డి, ఎపిఎంలు, సీసీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





## సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ వినతి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో ఉన్న నిరుపేదల సమస్యలను వివరించి.వాటిని వెంటనే పరిష్కరించి, జిల్లా న్యాయ మూర్తిగా సమస్యకు పరిష్కారం చూపించిన జిల్లా రెవిన్యూ అధికారి, గౌరవ కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలియజేసిన ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ రాజేష్, కార్వేటినగరం బూత్ కన్వీనర్ సురేష్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సూర్యనరసింహులు, నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ చంద్రమౌళి, మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్, నియోజకవర్గ సంయుక్త కార్యదర్శి యువజన అన్నామలై, ఎస్ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చందు, మండల కార్యదర్శి అజిత్, వెదురుకుప్పం మండల యువజన నాయకులు చందు, పెనుమూరు మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి దయ, సీనియర్ నాయకులు పాండు, జీడీ నెల్లూరు మండల అధ్యక్షులు సురేష్ రెడ్డి, సీనియర్ నాయకురాలు, వీర మహిళ లతా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రషీద్ పాల్గొన్నారు.



## సీబీఎస్సీ ప్రాజెక్ట్ పరిహారం జాబితాలో అభ్యంతరాలు అన్యాయం

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపట్నం గ్రామ పంచాయతీలో సీబీఎస్సీ ప్రాజెక్ట్‌కు సంబందించిన భూసేకరణ కు పరిహారం కోసం తయారు చేసిన జాబితాలో రెవెన్యూ అధికారులు మరల అభ్యంతరాలు చూపడం అన్యాయం అని కోట మాజీ జడ్పీటీసీ సభ్యులు, కొత్తపట్నం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఉప్పల ప్రసాద్ గౌడ్ అన్నారు. కొత్తపట్నంలో భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో అనాధీనం కింద 367 ఎకరాలకు జాబితా తయారు చేశారన్నారు.కానీ ఈ రోజు తహసీల్దార్ వచ్చి 300 ఎకరాలకు అభ్యంతరాలు ఉన్నాయని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మరల ఇంకోసారి వచ్చి అభ్యంతరాలు సరిచేస్తామని చెప్పడం అన్యాయం అన్నారు. భూసేకరణ పరిహారం విషయంలో గత 20 సంవత్సరాలుగా రైతులు విసిగి వేసారి పోయారన్నారు. భూసేకరణ పరిహారం విషయంలో న్యాయం అనేది లేకుండా పోతుంది అన్నారు. కొత్తగా ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు న్యాయం జరుగుతుందనుకుంటే అభ్యంతరాల పేరుతో రైతులను మరల ఇబ్బంది పెడుతున్నారు అన్నారు. 367 ఎకరాలకు సంబంధించిన ఎవరెవరు అభ్యంతరాలు చెబుతున్నారో అధికారులు తేల్చాలన్నారు. కొత్తపట్నం గ్రామంలో అందరూ సన్నా చిన్న కార్ రైతులే ఉన్నారని అందరికీ న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.



## శాప్ చైర్మన్ రవి నాయుడును సన్మానించిన నేతలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ఈనెల 18,19,20వ తేదీల్లో విజయవాడ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో శాసనసభ్యులు, శాసన మండలి సభ్యుల క్రీడాసాంస్కృతిక కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంతోపాటు సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం కొణెదల పవన్ కల్యాణ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడిచే మన్ననలు పొందిన శాప్ చైర్మన్ రవినాయుడును తిరుపతిలో స్థానిక ఎమ్మెలే అరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సత్కరించారు. ఎమ్మెల్యే శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడల నిర్వహణలో రవినాయుడు చూపిన శ్రద్ధ, కృషిని ప్రశంసించారు. కూటమి అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలను దిగ్విజయంగా పూర్తి చేశానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి నైనార్ మహేష్ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, రజకకార్పొరేషన్ రాష్ట్రడైరెక్టర్ కరాటే చంద్ర పాల్గొన్నారు.



## అలిపిరి నడక మార్గంలో అటవీశాఖ తనిఖీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శనివారం అలిపిరి కాలినడక మార్గంలో పండ్ల వ్యాపారం చేసే షాపులను జిల్లా అటవీశాఖ అధికారి వివేక్, ఎఫ్ఆర్ఓ సుదర్శన్ రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. 15 షాపులకు సంబంధించిన పండ్లను స్వాధీనం చేసుకొని,తిరుపతి రేంజ్ ఆఫీసుకు తరలించారు.నడక మార్గంలో చిరుతల సంచారం ఎక్కువవడంతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు తిరుపతి అటవీ శాఖ అధికారి వివేక్ తెలిపారు.భక్తులు పండ్లను కొనుగోలు చేసి సగం తిని,సగం పక్కన పడవేయడంతో వాటిని తినేందుకు ఆ ప్రాంతానికి జింకలు,అడవి పందులు ఇతర జంతువులు వస్తున్నాయని, వాటిని వేటాడేందుకు చిరుతపులులు అడవుల్లో నుంచి నడక మార్గం వైపు వస్తున్నాయని అన్నారు. అలిపిరి నుంచి నరసింహస్వామి టెంపుల్ వరకు తనిఖీ చేసి,మార్గంలోని షాపుల్లో,తట్టలపై పండ్లను విక్రయిస్తున్న వారికి ఇకపై ఈ ప్రాంతంలో పండ్లు విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## నీటి సంరక్షణ మనందరి బాధ్యత : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని.. రైతులు తమ పొలాల్లో వీలైనన్ని ఇంకుడు కుంటలను తవ్వుకోవాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని శనివారం చిత్తూరు రూరల్ మండలం తాళంబేడు గ్రామపంచాయతీ తెల్లగుండ్లవలస గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా పంటసంజీవి ఇంకుడు గుంతల తవ్వకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షపు నీటిని సంరక్షించుకోవడం ద్వారా సాగునీటికి కొరత లేకుండా చూడాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో భూగర్భ జలాల అడుగంటుతున్నాయని.. వీటిని పెంచేందుకు నీటి సంరక్షణ చేయడం ఒక్కటే మార్గమన్నారు. ఇందుకోసం అనువైన ప్రాంతాల్లో వీలైనన్ని ఇంకుడు గుంతలను తవ్వాలన్నారు. రైతులు బాగుంటేనే సమాజం బాగుంటుందని.. భూమిలో నీరు ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో రైతులకు ఉపయోగకరమైన అనేక పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ ద్వారా రైతులకు అవసరమైన పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి విన్నవించడం జరిగిందని, రోడ్ల మంజూరుకు ఆయన సానుకూలంగా స్పందించారని



చెప్పారు. రాష్ట్రంలో కేంద్రంలో కుటుంబం ప్రభుత్వం అధికారంలో ఉన్నందున.. గ్రామాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇదే మంచి తరుణమని.. గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డ్వామా పిడి రవికుమార్, ఏపీడీ సుబ్రహ్మణ్యం, మండల స్థాయి అధికారులు, సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, మండల పార్టీ అధ్యక్షులు శశికర్ బాబు, నాయకులు హరిబాబు, జగదీశ్వర్ నాయుడు, మేషక్, మోహన్ రాజ్, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మాకాలజీ విభాగంలో ఒక్క రోజు వైద్య విద్య కార్యశాల

**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఎస్ వి వైద్య కళాశాల ఫార్మాకాలజీ విభాగంలో శనివారం ఒక్క రోజు కార్యశాల ప్రారంభించిన అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపల్ డాక్టర్ పి ఏ చంద్రశేఖరన్ మార్చి 22, 2025, న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జోనల్ నిరంతర వైద్య విద్య కార్యక్రమంను "రసాయన చికిత్సలో అభివృద్ధి చెందుతున్న ధోరణులు, వినూత్న ప్రయోగాలు" అనే అంశంపై ఫార్మకాలజీ విభాగం, ఎస్.వి. వైద్య కళాశాల, తిరుపతి ఈ కార్యక్రమం అగ్రగణ్య అకాడమీషియన్లు, పరిశోధకులు మరియు వైద్య నిపుణులను సమకాలీన రసాయన చికిత్స మరియు సూక్ష్మజీవుల వ్యతిరేక చికిత్సల ప్రగతిపై చర్చించేందుకు ఒక వేదికగా నిలిచింది. ప్రిన్సిపాల్ నిరంతర వైద్య విద్యా, ఔషధ శాస్త్ర పరిశోధనల ప్రాముఖ్యత గురించి క్లుప్తముగా వివరించారు. ఈ నిరంతర వైద్య విద్య శాస్త్రీయ ప్రముఖ నిపుణులచే కింది ముఖ్యాంశాలపై సమగ్రమైన ప్రసంగాలు తిరుపతి, ఎస్.వి. మెడికల్ కళాశాల, ఫార్మకాలజీ విభాగం ఆచార్యులు ద్వారా గత రెండు సంవత్సరాల్లో ఇటీవల ఆమోదించబడిన సూక్ష్మ జీవుల



వ్యతిరేక ఔషధాలు – డా. ఎం. ఆశలత, ప్రొఫెసర్ హెచ్.ఒ.డి మలేరియా నిర్వహణలో తాజా ధోరణులు– డా. యు. భారతి, ప్రొఫెసర్ ఇమ్యూనోటాక్సిన్స్: అభివృద్ధి చెందుతున్న చికిత్సా విధానాలు– డా. ఎం. అమృత్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ హెచ్ఐవిలో అవకాశవాద సంక్రమణల నిర్వహణ డా. జి. సురేంద్ర కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్, బహుళ–ఔషధ నిరోధక, విస్తృతంగా ఔషధ నిరోధక ( XDR ) క్షయ వ్యాధి చికిత్సలో పురోగతి– డా. ఇ. భార్గవి, అసిస్టెంట్ ప్రొఫెసర్, నియోనేటల్ సెప్సిస్, నిర్వహణ డా. వి.ఎస్. అంజన్ కుమార్, ప్రొఫెసర్, పీడియాట్రిక్స్ విభాగం, ఎస్.వి.ఎం.సి, తిరుపతి. క్యాన్సర్ చికిత్సల్లో వృక్ష ఉత్పత్తుల ఉపయోగం – డా. ఎన్. అనిత, ప్రొఫెసర్ హెచ్.ఒ.డి ఫార్మకాలజీ విభాగం, ఎస్.ఎం.సి, విజయవాడ ఉపన్యసించారు. ఫార్మకాలజీ క్విజ్ ను డా. ఎల్. మీనాక్షి అసోసియేట్ ప్రొఫెసర్, డా. ఎం. రాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా. ఎన్. శరత్ చంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సి.ఎన్. రమ్య మూర్తి, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫార్మకాలజీ విభాగం, ఎస్.వి.ఎం.సి, తిరుపతి నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ జోనల్ నిరంతర వైద్య విద్యకు విశేష స్పందన లభించి, 230 కి పైగా మెడికల్ ఫ్యాకల్టీ, పీజీ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శాస్త్రీయ సమావేశాలు శాస్త్రీయ చర్చలకు వేదికగా నిలిచి, సంక్రమణ రుగ్మతలు మరియు క్యాన్సర్ చికిత్సకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న ఔషధ చికిత్సలు, వ్యూహాలపై అమూల్యమైన అవగాహన ఎంతైనా అవసరం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి ఎస్ ఎన్ మూర్తి, ఫార్మకాలజీ విభాగ వైద్యులు, వైద్య సిబ్బంది, ,ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీరకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 24న జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహణ

**- చిత్తూరు కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** ఈ నెల 24 వతేదీన సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ను ఉ.9.30 గం.ల నుండి మ.1 గం.వరకు కలెక్టరేట్ లోని సమావేశపు మందిరం నందు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉ.9 గం.కల్లా తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు నియోజక వర్గ,మండల స్థాయిలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజక వర్గ, మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని ఆదేశించారు.

## వైభవంగా శ్రీవారికి అభిషేకం

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** సాక్షాత్తు శ్రీవారు స్నానం చేసి నామాలు ధరించిన నామాల కాలువలో శనివారం కాలువ గట్టుపై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చకులు కృష్ణమూర్తి స్వామి పాలు పెరుగు వెన్న నెయ్యి తేనె వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారిని అలంకరించి భక్తులకు



దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు నామాల కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీవారి అభిషేకంలో పాల్గొన్నారు. ఈ నామాలకాలువలో స్నానం ఆచరిస్తే సకల పాపాల తొలగిపోతాయని భక్తుల విశ్వాసం. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం

**: డిఆర్డిఏ పిడి శ్రీదేవి**

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి పిలుపు నిచ్చారు. శనివారం కలెక్టరేట్ లోని డిఆర్‌డిఏ సమావేశపు మందిరంలో స్వయం సహాయక సంఘాలలోని సభ్యులకు ఆర్థిక అక్షరాస్యత పై కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసిన డీఆర్డీఏ పీడీ మాట్లాడుతూ సంఘాల సభ్యుల ఆర్థిక అక్షరాస్యత సాధించడానికి కృషి చేయాలన్నారు. సంఘం అందులోనే సభ్యులకు ఆర్థిక ప్రణాళిక పొదుపు, ఆవశ్యకత ఖర్చులు చేయడం పరిపక్వ రుణాలు పొందడం డిజిటల్ లావాదేవీలు సామాజిక భద్రత ఇన్సూరెన్స్ పై అవగాహన ఉండాలన్నారు.అదేవిధంగా గ్రామీణ ప్రాంతంలోని మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించి సంఘ సభ్యులకు రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ కుమార్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.





## నీటిని వృధా చేయరాదు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** నీటిని వృధా చేయరాదని రొంపిచెర్ల ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరళ అన్నారు. అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఎన్జీఓ లతో కలిసి నీటి పొదుపు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటిని దుర్వినియోగం చేస్తే నీటి కొరకు తప్పదన్నారు. అప్పుడు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేశారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. వ్యవసాయ పంటలు సాగు చేయాలన్న, ప్రజలు త్రాగడానికి తాగునీరు, మూగ జీవాలకు నీరు ఎంతో అవసరం అన్నారు. దీనిపై గ్రామాల్లో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తిమ్మయ్య, సుధాకర్ రెడ్డి, గుర్రప్ప నాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురు బిజెపిలో చేరిక

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర బిజెపి అధిష్టానం ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు మండల కమిటీ సభ్యులు జాబితాను ప్రకటించారు. అందులో భాగంగా ఉపాధ్యక్షులుగా చండీశ్వర్‌రెడ్డి, గిరిజారాణి, హరి



ప్రసాద్, శివశంకర్ రెడ్డి, కుమార్, భాగ్యలక్ష్మి, జనరల్ సెక్రటరీలుగా ప్రసాద్, గోపి నాథ్, సెక్రటరీ లు శివా, నాగరాజు, రాజశేఖర్, రమాదేవి, మౌనిక, కృష్ణమూర్తి, కోశాధికారి రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రోసిరెడ్డి, ముని ప్రసాద్, డిల్లీ రెడ్డి, చిరంజీవి, తేజ లను మండల కమిటీ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం రాయలు చెరువు కట్ట దిగువ ఉన్న రాయలు మండపంలో అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన కృష్ణ మూర్తి,ఎన్ ఆర్ కమ్మపల్లి చెందిన రాజేశ్వరి,కట్టకింద వెంకటాపురం కు చెందిన తేజలకు జనార్ధన్ నాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈసందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోదీ నాయకత్వాన్ని బలపరిచేందుకు బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు అడుగు జాడలు లో నడిచేందుకు నడుమ బిగించాలని పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ నాయుడు, మునెయ్య, గోపి నాగిరెడ్డి, శివశంకర్ రెడ్డి, రోసి రెడ్డి, రామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం : ఎమ్మెల్యే గురజాల

**– ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**– నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని నియోజకవర్గస్థాయిలో అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం చిత్తూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదులో చిత్తూరు నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో సభ్యత్వాలు చేయడం జరిగిందని, ఇందుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని వార్డు, పంచాయతీ స్థాయిలో ఘనంగా నిర్వహించాలని, పార్టీ జెండాలను సిద్ధం చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రధానంగా పింఛన్లు సొమ్ములు పెంచి పంపిణీ చేయడం, సూపర్ సిక్స్ హామీల అమలు, ఉగాది తర్వాత రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు, కొత్త ఇంటి నిర్మాణాల మంజూరు తదితర సంక్షేమ పథకాలను ప్రారంభించనున్నట్లు ప్రజలకు తెలియ చెప్పాలన్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలకు తీసుకెళ్ళేందుకు వీలుగా క్షేత్రస్థాయిలో ప్రతి 60 మంది ఓటర్లకు ఒక (కేఎస్ఎస్) కుటుంబ సాధికార సభ్యులను నియమించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. వీరి ద్వారా ప్రజల్లోకి వెళ్లాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో సామాజిక మాధ్యమాలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. పార్టీ కోసం కష్టపడిన వారందరికీ వివిధ మార్గాల్లో న్యాయం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఏమైనా లోటుపాట్లు గుర్తిస్తే స్థానిక నాయకులతో సామరస్యంగా చర్చించాలని అవసరమైతే తన దృష్టికి సమస్యలు తేవాలన్నారు. కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఐకమత్యంగా ఉండాలని నాయకులకు పిలుపునిచ్చారు. చుడా ఛైర్మెన్, నగర పార్టీ అధ్యక్షులు కటారి హేమలత మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కుటుంబ సాధికార సభ్యుల ఎంపికను వేగంగా పూర్తి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ మాట్లాడుతూ.. చిన్నచిన్న వివాదాలను స్థానికంగా ఉన్న నాయకులే కలిసికట్టుగా పరిష్కరించుకోవాలని, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారందరికీ తగిన న్యాయం చేస్తారని, కూటమి పార్టీల నేపథ్యంలో మిగిలిన వారితో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. సమావేశంలో భాగంగా పలువురు కార్యకర్త అభిప్రాయాలను తెలుసుకున్నారు. పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలను ఎలా సమన్యాయం చేసుకోవాలి? సంస్థాగత ఎన్నికలు, భవిష్యత్ కార్యక్రమాల కార్యాచరణపై చర్చించారు. సమావేశంలో మేయర్ ఎస్ అముద, పార్టీ అధికార ప్రతినిధి వి సురేంద్ర కుమార్, ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, శశికర్ బాబు, సుబ్రహ్మణ్యం నాయుడు, కాజూరు రాజేష్, మేషక్, పార్టీ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, యువత, మహిళ కమిటీ నాయకులు, క్లస్టర్ల అధ్యక్షులు పాల్గొన్నారు.






# సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** శనివారం రైల్వే స్టేషన్ సమీపంలోని టిపిపిఎం హై స్కూల్ నందు జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) ఆధ్వర్యంలో విద్యార్థులకు సి పిఆర్ (కార్డియో పల్మనరీ రెస్పిరేషన్) పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాలాజీ నర్సింగ్ కాలేజ్ ఛైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిపిఆర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వైద్యులతో పాటు ప్రతి మెడికల్ సిబ్బంది అలాగే విద్యార్థినీ విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ మధ్యకాలంలో జిల్లాలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానికి ప్రతి హోటల్ నందు అదేవిధంగా పోలీస్ వ్యవస్థ లాంటి రెస్క్యూ టీమ్స్కు అవగాహన మరియు ట్రైనింగ్ ప్రోగ్రాములు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా ప్రతి పౌరునికి,విద్యార్థినీ విద్యార్థులకు కూడా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ వారు ప్రతి స్కూల్ నందు ఇలాంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రోగ్రాం చేసినటువంటి జెసి ఎస్ రత్నశేఖర్ మాట్లాడుతూ ఉన్నట్లుండి ఎవరైనా కుప్పకూలి పడిపోయినప్పుడు అపస్మారక స్థితిలో చికిత్స అందించడం ఏమాత్రం ఆలస్యమైనా ప్రాణాలు కాలులో కలిసిపోతాయి. అలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణమార్గం సిపిఆర్ అన్నారు. శనివారం ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.మధుసూదన్ రెడ్డి,జెసి. గుణశేఖర్,ఆనంద్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

# 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని అదృశ్యం



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం, చిలమూరు గ్రామానికి చెందిన 6వ తరగతి చదువు తున్న సత్యవేటి చంద్రకళ శనివారం ఉదయం అదృశ్యం విషయం తెలుసు కున్న తల్లి తండ్రులు సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సత్య వేటి చెల్లయ్య కుమార్తె చంద్రకళ సూళ్లూరుపేట పట్టణంలోని జడ్పి బాలికోన్నత పాఠశాల లో చదువు తుందని అయితే శనివారం ఉదయం స్కూలుకి వెళ్తున్నానని చెప్పి సూళ్లూరుపేట మండలం ఇలు పూరు గ్రామంలో ని అమ్మమ్మ ఇంటి నుంచి బయలు దేరిన చంద్రకళ అదృశ్యం అయిందని తల్లి తండ్రులు పిర్యాదు చేశారు. కేసు ను దర్యాప్తు చే సన్ను ట్లు ఎసై బ్రహ్మ నాయుడు తెలిపారు.

# నడక ఆరోగ్యానికి చాలా మంచిది..

**– ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోండి : ఆర్కాట్ కృష్ణ ప్రసాద్**




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నడక ఆరోగ్యానికి చాలా మంచిది కాబట్టి..ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా నడకను అలవాటు చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వినాయక సాగర్ నందు లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి శ్రీ శ్రీనివాస మరియు వినాయక సాగర్ వాకర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో 300 మంది వాకర్స్ కు ఉచితంగా జామకాయ జ్యూస్ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆయన చేతుల మీదుగా జ్యూస్ ప్యాకెట్లను అందరికీ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రస్తుతం వేసవికాలం నడుస్తున్నందున సూర్యతాపం వల్ల వాకర్స్ వేడిని తట్టుకోలేకపోతున్నారని,కాబట్టి లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో జ్యూస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యురాలు శాంతి నాడార్,శేషాద్రి,వినాయక సాగర్ వాకర్స్ ప్రతినిధులు సుబ్రమణ్యం రాజు,చంద్ర,రామ సుబ్బారెడ్డి,రామస్వామి,సాయిబాబా రెడ్డి,నరసింహయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి మంచి నీటి సరఫరా అందిస్తాం : ఎమ్మెల్యే గురజాల

**– దుర్గా నగర్ కాలనీలో ఉచిత నీటి సరఫరా ట్యాంకరును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగరం లోని 50 వార్డుల పరిధిలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామని, ఇందుకు అవసరమైన పనులు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం చిత్తూరు నగర పాలక సంస్థ పరిధిలో దుర్గా నగర్ కాలనీలో తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్ ఏర్పాటు చేసిన ఉచిత నీటి సరఫరా ట్యాంకర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నగరపాలక పరిధిలో నీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మొదటిసారి అసెంబ్లీలో మాట్లాడినప్పుడే చిత్తూరుకు నీటి సరఫరా చేసే అడవిపల్లి పైప్ లైన్ గురించి మాట్లాడానని.. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి నీటి కేటాయింపులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పైప్ లైన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, కలెక్టర్ ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ విషయంపై ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని, పనులు జరుగుతున్న తీరును తనిఖీ చేస్తామని చెప్పారు. వచ్చే వేసవి కల్లా ప్రతి ఇంటికి నీటి సరఫరా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, తెలుగు యువత అధికార ప్రతినిధి వరుణ్, తెదేపా సీనియర్ నాయకులు చంద్ర ప్రకాష్, అశోక్, చిట్టిబాబు, బిజెపి నాయకులు అట్లూరి శ్రీనివాసులు, వార్డు ఇన్చార్జులు, మాజీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# శ్మశాన వాటికకు మోక్షం లేదా..?

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు పై పడుతున్న నేటికీ కొన్ని గ్రామాలు మౌలిక వసతులు నోచుకోవడం లేదు. కనీస వసతులు అయిన పక్కా రోడ్లు, విద్యుత్ దీపాలు,తాగునీటి సరఫరా, నివాసయోగ్యమైన ఇల్లు, ప్రయాణానికి సౌకర్యవంతమైన రోడ్లు కల్పనే కరువు అనుకుంటే మృతి చెందిన మృతదేహాలను ఖననం చేయడానికి స్మశాన వాటికలు నోచుకోవడం లేదు.ఎక్కడో ఉన్న స్థలాలో ఖననం చేయడానికి డొంక దారి లేక అస్తవ్యస్తమైన అడ్డదారుల్లో, నేటి వాగుల్లో నారుమడులు వేసిన పొలాల్లో వెళ్ళవలసిన దుర్భిక్ష పరిస్థితి నెలకొంది. ఇందుకు నిదర్శనంగానే పెళ్లకూరు మండలంలోని రావులపాడు పంచాయతి.రావులపాడు పంచాయతీలో సుమారు 170 కుటుంబాలు జీవిస్తున్నాయి.రావులపాడు పంచాయతీలో మృతదేహాలను పూడ్చడానికి స్మశాన వాటికకు దారిలేదు. నేటికీ రాష్ట్రంలో ఎందరో ముఖ్యమంత్రి పీఠం ఎక్కారు. మరెన్నో పార్టీ నేతలు సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యేల నుండి మంత్రి పదవుల వరకు కొనసాగిన రావులపాడు పంచాయతీలో స్మశాన దారి లేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు స్పందించి స్మశాన వాటికకు దారి చూపాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.

# బిల్ కలెక్టర్ పల్లం రమేష్ తాత్కాలిక సస్పెన్షన్

**– మున్సిపల్ కమిషనర్ షేక్. ఫజులుల్లా**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పురపాలక సంఘ కార్యాలయ దుకాణాల అద్దె బిల్లులను సొంత ఖాతాకి జమ చేసుకున్నాడు అన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న అవుట్ ఫోర్సింగ్ బిల్ కలెక్టర్ పల్లం రమేష్ ను తాత్కాలికంగా విధుల నుంచి తప్పిస్తున్నట్లు కమిషనర్ షేక్ ఫజుల్లుల్లా తెలిపారు. విచారణ అనంతరం తదుపరి నిర్ణయం ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుట్సోర్సింగ్ బిల్ కలెక్టర్ అల్లం రమేష్ నాయుడుపేట పట్టణములోని నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి దుకాణములకు సంభందించిన అద్దె రుసుమును అద్దె దారుల వద్ద నుండి వసూలుచేసి ఆ నగదును మునిసిపల్ కార్యాలయము నందు జమచేయలేదు అనే ఆరోపణల దృష్ట్యా విధుల నుండి తాత్కాలిక సస్పెన్షన్ చేస్తున్నట్లు కమిషనర్ తెలియజేశారు. సీనియర్ అసిస్టెంట్ యం. ఉపేంద్ర ధీరజ్ అవుట్ ఫోర్సింగ్ బిల్ కలెక్టర్ పల్లం రమేష్ ఆరోపణలపై విచారణ చేసి సంపూర్ణ నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.





## ఎమ్మెల్యేకు సన్మానం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డిని శనివారం పలువురు కలసి ఘనంగా సన్మానించి ధన్యవాదములు తెలియజేశారు. పలమనేరు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా న్యాయవాది మునిరాజులు మంగళవారం నియమితులై మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తనకు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గా అవకాశం కల్పించి సహకరించిన స్థానిక శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని న్యాయవాది మునిరాజులు తన అనుచరులతో కలసి ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి గజమాలతో సన్మానించారు. తనపై ఏ నమ్మకంతో పదవిని కట్ట బెట్టారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొని మున్సిపాలిటీ అభివృద్ధికితన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా మునిరాజు పేర్కొన్నారు. అదేవిధంగా మున్సిపల్ కౌన్సిల్‌కు కమిషనర్‌కు సైతం ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రవి, సుబ్బరామయ్య, బాబు రెడ్డి, చంద్రశేఖర్, తిప్పారెడ్డి, మునెప్ప, సురేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ఎమ్మార్పీఎస్ నాయకుల సన్మానం...**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని కలిసి సన్మానించారు. ఎస్సీ వర్గీకరణ అంశంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ ఆయన్ను వారు సన్మానించారు. తెలుగుదేశం ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఈ అంశంతో అది మరోసారి రుజువైందంటూ వారు కితాభిచ్చారు. పలమనేరు నియోజకవర్గ నాయకులు తో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుగంగ కాలువలో మహిళ మృతదేహం



**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** పట్టణం ఏనుగుల పాలెంకి చెందిన నాగమణి వయసు 30 సంవత్సరాలు మహిళ బంగారు పేట వద్ద జంగాలపల్లి వద్ద తెలుగుగంగ కాలువలో దూకింది. అటుగా వెళుతున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే మహిళ మృతి చెందినట్లు సమాచారం.సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సుబ్బారావు మృతదేహన్ని సేవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన పై విచారణ చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## నీటి నిల్వ కుంటల తవ్వకాలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కుప్పం రూరల్ మండలంలో నీటి నిల్వకుంటల తవ్వకాలను ప్రారంభించారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనల మేరకు శనివారం కార్వేటినగరం మండలం అమ్మపల్లి పంచాయతీ వరల్డ్ వాటర్‌డేలో భాగంగా ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకంలో రైతులకు నీటి నిల్వ కుంట (ఫామ్ ఫాండ్ )త్రవ్వకానికి భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు. మండలంలో వివిధ పంచాయతీల్లో 104 నీటి నిల్వ గుంటలు ప్రారంభించారు. కార్యక్రమంలో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయ యాదవ్, కృష్ణాపురం జలాశయం అధ్యక్షుడు అన్నమలై, రాష్ట్ర రైతు కార్యవర్గ కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, యువత నాయకుడు రమేష్ ఏపీవో జాహ్నా, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండండి



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** బంగారుపాళ్యం మండల పరిధిలో వారానికి ఒకసారి ప్రతి శనివారం రాజా వీధి నందు సంత జరుగుతుంది. వారానికి ఒకసారి జరిగే సంతకు మండలం నుండి ప్రజలు మహిళలు అధికంగా వస్తుంటారు. గతంలో ఈ సంత మార్కెట్ వలన సెల్ఫోన్ లు, బంగారు నగలు చోరీ, పర్సులో ఉంచుకున్న డబ్బులు అధికంగా చోరీకి గురికాబడి స్థానిక బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఎన్నో కంప్లైంట్స్ రావడం పట్ల, పోలీసులు మార్కెట్ సంతకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తంతో ఉండాలని సిఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు. కూరగాయలు అమ్మే ప్రదేశంలో సీఐ కత్తి శ్రీనివాసులు తన సిబ్బందితో పహారా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రామచంద్రారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ మురళి, కానిస్టేబుల్ లు సురేంద్ర, ద్వారక, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు పోషణ భి పడాయి బి శిక్షణ ముగింపు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగర బాలికల ఉన్నత పాఠశాలలో 60 మంది అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముగింపు సమావేశంలో సూపర్వైజర్లు మాట్లాడుతూ 1975లో ఐసిడిఎస్ ప్రారంభం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు ఏ విధంగా మార్పులు చోటుచేసుకున్నాయి ప్రీస్కూల్ విద్యా విధానంలో ఏ విధమైన అభివృద్ధి జరిగింది ప్రీస్కూల్ పిల్లలకు మరింత నాణ్యమైన బోధన చేయుటకు అవసరమగు శిక్షణను అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్‌లో చిత్తూరును మొదటి స్థానంలో నిలపండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపు



**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ సర్వేక్షన్ లో చిత్తూరు నగరాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు నగర ప్రజలందరూ ఓటు చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం చిత్తూరు నగరపాలక సంస్థ రూపొందించిన స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు జరిగే స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో నగర ప్రజలు చురుగ్గా పాల్గొన్నారు. రెండు నిమిషాలు సమయం వెచ్చించి చిత్తూరు నగరం కోసం స్వచ్ఛ సర్వేక్షన్ యాప్, లింక్ ద్వారా, క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా ఓటు చేయాలన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్లో మెరుగైన ర్యాంక్ సాధించడం ద్వారా పారిశుద్ధ్య పరంగా మరింత మెరుగైన సౌకర్యాలను పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఎంహెచ్వో డా లోకేష్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బెట్టింగులతో జీవితాలను నాశనం చేసుకోవద్దు : సిఐ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని పలమనేరు రూరల్ సిఐ మురళీమోహన్ పేర్కొన్నారు. బెట్టింగులతో ఆర్థికంగా నష్టపోవడం, అప్పులపాలవడం తప్పదని, బెట్టిం గులతో సమయం వృధా చేసుకోకుండా ఉన్నత స్థాయికి చేరేందుకు సమయాన్ని వినియోగించుకో వాలని సిఐ పిలుపునిచ్చారు.బెట్టింగు యాప్లతో జీవితాలను నాశనం చేసుకోవద్దని నేటి నుండి ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్లు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆన్లైను, ఆఫ్లైను క్రికెట్ బెట్టింగులకు పాల్పడే యువత అప్రమత్తం ఉండాలన్నారు. ఆర్థికంగా జీవితాలను నాశనం చేసే బెట్టింగు యాప్ల జోలికి పోవద్దని ప్రజలు, యువతను పలమనేరు రూరల్ సీఐ హెచ్చరించారు. బెట్టింగు యాప్‌ల వలన ఆర్థికంగా ఎక్కువగా నష్టం కలిగించి, సాఫీగా సాగిపోతున్న జీవితాలను నాశనం చేస్తాయన్నారు. చిన్న మొత్తాలతో ప్రారంభించిన బెట్టింగులు, ఆశక్తి పెరిగే కొద్ది పెద్ద మొత్తంలో డబ్బులను బెట్టింగుకు పెట్టి, చివరకు ఆర్థికంగా పెద్ద మొత్తంలో నష్టపోతారన్నారు. బెట్టింగుల్లో ఎదురైన ఓటముల్లో నష్టాన్ని అధిగమించేందుకు మరింత ఎక్కువ పెట్టుబడులు పెట్టడం వలన మరిన్ని అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. బెట్టింగు యాప్ లను సరదాగా ప్రారంభంలో వినియోగించి, చివరకు వ్యసనంగా మారే పరిస్థితులకు చేరుకొంటారన్నారు. ఒకసారి బెట్టింగులకు అలవాటు పడిన వ్యక్తులు తమఆలోచనలన్నీ బెట్టింగు మీదనే పెట్టి, ఆర్థిక నష్టాలతో కుటుంబ గొడవలకు పాల్పడతారన్నారు. బెట్టింగులకు అలవాటుపడిన వ్యక్తులు కుటుంబ అవసరాలను నిర్లక్ష్యం చేస్తూ, సంపాదనంతా బెట్టింగుల్లోనే పోగొట్టుకొనే ప్రమాదం ఉందన్నారు. బెట్టింగులతో డబ్బులను పోగొట్టుకొని మానసిక ఒత్తిడికి గురవుతారని, నిరాశ, ఆత్మన్యూనత భావాలతో చివరికి ఆత్మహత్యా ప్రయత్నాలకు దారితీస్తాయన్నారు. బెట్టింగులకు పూర్తి సమయాన్ని కేటాయించడం వలన కుటుంబ సభ్యులు, స్నేహితులకు దూరం కావడమే కాకుండా, విలువైన సమయాన్ని వృధా చేస్తూ, అభివృద్ధికి దూరమవుతారని సిఐ అన్నారు. ఈ తరహా బెట్టింగు యాప్లను వినియోగించడం, ఆఫ్ లైను బెట్టింగులకు పాల్పడడం చట్ట విరుద్ధమని, ఎవరైనా బెట్టింగులకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ పరిధిలో రాయలపేటకు చెందిన చంద్రబాబు, వారి బంధువులు ఈ తరహా బెట్టింగ్ యాప్ లు నడిపిస్తున్నారని దీనిపై పెద్దపంజాణి మండలం నేలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సుమారు 70 లక్షలు బెట్టింగ్ లో పోగొట్టు కున్నాడని కేసు కూడా నమోదు చేయడం జరిగిందన్నారు

## వెల్ఫేర్ హాస్టల్ ఆకస్మిక తనిఖీ



**గుడిపాల, మేజర్ న్యూస్:** మండలంలోని, వెల్ఫేర్ హాస్టల్ తనిఖీ చేసిన వైద్య అధికారి డాక్టర్ సంధ్య..ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ ముఖ్యంగా హాస్టల్ లో ఉన్న పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ముఖ్యముగా ఆడపిల్లలకు, పర్సనల్ ఐజెన్ గురించి తెలపడం జరిగినది, వడదెబ్బ తగలకుండా నీరు ఎక్కువుగా తాగాలని తెలియపరిచారు, వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు సూచనలు తెలిపారు, హాస్టల్ యందు వంటగదిని, పిల్లలు నిద్రించే గదులను, బాత్రూంలను పరిశీలించారు, పిల్లలకు ఆరోగ్య సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ, జపసల్వి ఎఎన్ఎం ఉమామహేశ్వరి, సుజమా, స్వప్న, ఆశాలు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమవుతున్న రూ.కోట్ల విలువచేసే రహదారులు భవనాలు శాఖ స్థలం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని మదనపల్లి రోడ్‌లో ఎన్ హెచ్ ఫోర్ పక్కన రహదారులు భవనాల శాఖకు సంబంధించిన కోట్ల రూపాయల స్థలం అన్యాక్రాంతమవుతున్నదని బిజెపి నాయకులు అయూబ్ ఖాన్ నరసింహులు శనివారం విలేకరులకు తెలిపారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయని ఇప్పటికే పలుమార్లు రెవెన్యూ రహదారులు భవనాల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని కానీ ఎవరు స్పందించలేదని, ప్రస్తుతం ఆ బోర్డు ఉన్న ఎలాంటి భయం లేకుండా కొంతమంది ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారన్నారు. అధికారులు స్పందించి ఈ ప్రభుత్వ స్థలానికి ఫెన్సింగ్ వేయాలని బిజెపి నాయకులు కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగరాజా అమర్ నారాయణ పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఈనెల 24 నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తిరుపతి అర్బన్ తహసిల్దార్ కార్యాలయంలో జరుగు పి జి ఆర్ ఎస్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అర్బన్ తహసిల్దార్ భాగ్యలక్ష్మి కోరారు. అదేవిధంగా జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రజలు ఉదయం 9 గంటల నుండి అర్జీలు స్వీకరిస్తామన్నారు. మండల కేంద్రంలో జరుగు పిజిఆర్ఎస్ కు సంబంధించిన అన్ని శాఖ అధికారులు తప్పక హాజరు కావాలని ఆమె కోరారు.



## అక్రమ కేసులకు నేను భయపడను : మాజీ డిప్యూటీ సీఎం



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** అక్రమ కేసులకు తాను భయపడేది లేదని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. గురువారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన వెదురు కుప్పం మండలం, ఎలమంద గ్రామానికి చెందిన వారు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగ వారిని నారాయణస్వామి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులకు భయపడి విదేశాలకు పారిపోయాడంటూ కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవం అన్నారు. రాజకీయ సుదీర్ఘ అనుభవంలో అవినీతి మచ్చలేని తనపై ఆరోపణలు చేయడం తగదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి పై దృష్టి సాధించాలే కానీ, కక్షపూరిత చర్యలో భాగంగా వైకాపా నేతలపై అక్రమ కేసులు బనాయించడం సరికాదన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు



**నగరి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కలిసిన నియోజకవర్గ ప్రజలు. వారి నుండి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే. అనంతరం సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అల్జిటెక్‌కు విజయం విద్యార్థులు 41 మంది ఎంపిక

**- విజయం విద్యాసంస్థల అధినేత తేజోమూర్తి**



చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్: ప్రముఖ బహుళ జాతి సంస్థ అయిన 'అల్జిటెక్' వారు శుక్రవారం నగరం లోని స్థానిక మిట్టూరు నందు గల "విజయం సైన్స్ అండ్ ఆర్ట్ డిగ్రీ కళాశాల" నందు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక యొక్క తుది ఫలితాలు నేడు విడుదల చేశారు. అందులో తమ కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న బి.కాం, బిసిఏ విద్యార్థులు 41 మంది ఎంపికయినట్లు సంస్థ అధినేత డా. ఎం.తేజోమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు గ్రూప్ డిస్కషన్, ఆపరేషన్ రౌండ్ హెచ్.ఆర్. రౌండున ప్రక్రియల ద్వారా నిర్వహించారని, ఎంపికయిన విద్యార్థులకు.రూ.2,25,000, వార్షిక వేతనంగా అందిస్తుందని ఆయన తెలిపారు. ఎంపికయిన విద్యార్థిని విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

## వన వేణుగోపాలస్వామికి ప్రత్యేక పూజలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని దేవర గుడిపల్లి–ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా శనివారం అలంకరించారు. పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

## చందన ఆలంకరణలో శ్రీ కాలభైరవ స్వావి



**నగరి, మేజర్‌న్యూస్:** పట్టణంలో వెలసి ఉన్న శివాలయంలో శ్రీ కాలభైరవ స్వామికి నేడు శనివార అష్టమి పర్వదినాన విశేషాభిషేకములతోపాటు సుగంధ ద్రవ్యవములు మరియు పాలు పెరుగు, తేనే, పంచామృతం, పన్నీరు, చందనము, కొబ్బరి నీరు, మొదలగున వాటితో అభిషేక అర్చనలు జరిగాయి. అభిషేకానంతరం స్వామివారికి చందన ఆలకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామినీ దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు విచ్చేసిన భక్తులందరికీ వడమాల ప్రసాదము. చక్కెర పొంగలి, పులిహోర, స్వామి వారి ప్యాకెట్ క్యాలెండర్ పంపిణీ చేశారు.

## వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం ఆవరణలో చెన్నై వాస్తవాలు కంచి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి సురేష్ కుమార్ భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

22సీటీఆర్45 సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ

బిడ్డల సంరక్షణపై ప్రత్యేక దృష్టిని సారించాలి–సిడిపిఓ

వెదురుకుప్పం, మేజర్ న్యూస్: పుట్టిన బిడ్డల నుండి రెండు సంవత్సరాల వయస్సు వచ్చేవరకు బిడ్డల సంరక్షణ బాధ్యతలను తల్లులతోపాటు అంగన్వాడి కార్యకర్తలు ప్రత్యేక దృష్టిని సారించాలని కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మ సునంద అన్నారు. శనివారం వెదురుకుప్పం ఎంపీడీవో సమావేశం మందిరములో పోషణ బి పడాయి బి శిక్షణ ముగింపు సమావేశం జరిగింది. సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో అందాల్సిన సేవలు, స్త్రీలు గర్భధారణ ధరించినప్పటి నుండి బిడ్డకు రెండు సంవత్సరాలు పూర్తయ్యే వరకు తీసుకోవలసిన సంరక్షణ గురించి వివరించారు. ప్రత్యేకంగా వెయ్యి రోజుల సంరక్షణ గురించి ప్రత్యేకంగా వివరించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు గురించి తీసుకోవలసిన శ్రద్ధ మరియు సంరక్షణ గురించి అంగన్వాడీ కార్యకర్తలకు విపులంగా వివరించారు. అనంతరం సూపర్వైజర్లు భారతి, శకుంతల మాట్లాడుతూ వయసుకు తగ్గ బరువు ఎత్తులేని పిల్లల్ని సంరక్షించాల్సిన విధానం గురించి వివరించారు. నవచేతన, ఆధార్ షీలా గురించి మాట్లాడారు. అంగన్వాడీలోని ప్రీ స్కూల్ పిల్లలకు శారీరక అభివృద్ధి, భాషాభివృద్ధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి, మేధావృద్ధి గురించి వివరించారు. ఇటువంటి శిక్షణకార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకంలో ఫారం పాండ్‌లు రైతులకు వరం

**- డ్వామా పిడి సివి శ్రీనివాస్ ప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం ఏర్పేడు మండలం కందాడు పంచాయతీలో శ్రీను రైతు పొలంలో త్రవ్వుతున్న ఫారం పాండ్ పనులను శనివారం పథక సంచాలకుల వారు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొని రైతులకు, కూలీలకు ఫారం పాండ్‌లూ తువ్వుకొనడం వల్లన కలుగు ప్రయోజనాలను తెలియజేస్తూ వర్షపు నీరును ఒడిసి పట్టి ఫారం పాండ్ లలో నీటిని నిల్వ చేసుకొనడం వలన భూగర్భ జలాలు వృద్ధి బోరు భావులలో సంవృద్ధిగా నీరు ఉండడం వలన పంటలు అధిక దిగుబడి వచ్చి రైతులకు పంట పెట్టుబడి పోను కొంత మొత్తంలో ఆదాయం కలుగుతుంది, ఫారం పాండ్‌లో నీరు భూమిపై నుండి 2 మీటర్ల లోతు వరకు ఉండడం వల్లన భూమిలో తేమ శాతం పెరిగి రైతులు పంట పొలాలు నీటి యాద్దడికి గురికాకుండా కాపాడుతూ మిత్ర పురుగులు, వాన పాములు ఫారం పాండ్ లూ త్రువ్వకొన్న రైతులు పొలాల్లో అధికంగా వృద్ధి చెందినట్లు గమనించడం జరిగింది, అదే విదంగా ఫారం పాండ్ గట్టు చుట్టూ భూమి వృధా కాకుండా కొబ్బరి చెట్లు, ఇతర పండ్ల చెట్లు పెంచుకొనడం వల్లన రైతులు అధిక ఆర్థిక ప్రయోజనాలు పొందుటకు ఆస్కారం కలుగుతుంది, అదేవిధంగా పంట పోల్లాలకు ఫారం పాండ్ వల్లన నీటి సంరక్షణ తో పాటు చేపలు పెంపకంను చేపట్టడం వల్లన రైతులకు అదనపు ఆదాయం వస్తుంది ఈ విధముగా రైతులు తమ పంట పోల్లాలో ఫారం పాండ్ లూ నిర్మించుకొనడం వల్లన బహుళ ప్రయోజనాలు కలుగుతాయని కావునా ప్రతీ ఒక్క రైతు ఫారం పాండ్ లూ త్రువ్వుకొనుటకు ముందుకు రావాలని డ్వామా పిడి సివి శ్రీనివాస్ ప్రసాద్. పిలుపు నిచ్చారు. మహంకాలి దేవి పుత్తూరు పంచాయతీలో నిర్మించిన సిమెంట్ రోడ్డు కి ఇరువైపుల గ్రావెల్ మట్టితో షోల్డర్స్,సిమెంట్ రోడ్ల క్రాస్ సెక్షన్‌లో డ్రైనేజీ పైపులను, నీటి పైపులు, మురుగునీటి పైపులు సిమెంట్ రోడ్డు నిర్మించే క్రమంలో 4 ఇంచులు పైపులు ప్రతీ 10 మీటర్ లకి ఒక దగ్గర సిమెంట్ రోడ్డు క్రింద వేయడం వల్లన భవిష్యత్తు లో రోడ్డు ను డామేజ్ కాకుండా నిరోదించవచ్చును. పనులు నాణ్యంగా పది కాలాలు పాటు మన్నికగా ఉండేటట్లు చెప్పట్టాలని ఈ కార్యక్రమంలో అధనపు కార్యమాధికారులు డి.చంద్ర శేఖర్ రాజు, అవిలాల దేవరి,ఇంజనీర్ అసిస్టెంట్ వినోద్ , టెక్నికల్ అసిస్టెంట్లు శాలి మనోహర్, రవీంద్రుడు, పట్టాభి రెడ్డి,జూనియర్ ఇంజనీర్ పంజాడ బాలాజీ రావ్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి వైకాపాలో అన్యాయం జరుగుతోంది... వైయస్ జగన్ దృష్టి పెట్టాలి

**– బొమ్మగుంట రవి విజ్ఞప్తి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ వ్యాప్తంగా వైకాపాలో తీరని అన్యాయం జరుగుతోందని, తక్షణం పార్టీపై శ్రద్ధ పెట్టాలని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి బొమ్మగుంట రవి విజ్ఞప్తి చేశారు. శనివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ..ఉభయ తెలుగు రాష్ట్రాలల్లో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతోమందికి రాజకీయ బిక్ష పెట్టి వారికి జీవితాన్ని ప్రసాదించాడని అన్నారు.అయితే ప్రస్తుతం అటు తెలంగాణలో కానీ ఇటు ఆంధ్రప్రదేశ్లో కానీ వైఎస్ఆర్ ను పూజించే వాళ్లకు దిక్కు లేదని వాపోయారు.ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బాగున్న వైసీపీ పార్టీని సర్వనాశనం చేసిన వ్యక్తులందరూ మీ దృష్టిలో మంచివాళ్లు.పార్టీ శ్రేయస్సు కోరి జరుగుతున్న తప్పిదాలను ఎత్తి చూపితే, నాలాంటి వాళ్లు చెడ్డవాళ్ళు అయ్యామా? అని జగన్ను ప్రశ్నించారు .అయ్యా జగన్ రెడ్డి.. రాజకీయ కారణాలతో కొందరు,తమ పదవుల కోసం స్వార్థంతో మరికొందరు పార్టీని వీడి వెళ్ళిపోతుంటారు. అయినా అలాంటివారు మళ్లీ తిరిగి వస్తే పార్టీ అక్కున చేర్చుకుంటుంది. తాను నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి నేడు జగన్మోహన్ రెడ్డి వరకు మీ కుటుంబం బాగుండాలని అనునిత్యం కోరుకునే వాడిని అని స్పష్టం చేశారు.వైయస్ఆర్ దగ్గర నుండి మీ వరకు రాజకీయాల్లో మీరు బాగుండాలని నిరంతరం కష్టపడ్డాను. మీ కుటుంబానికి వీర విధేయుడుగా ఉంటూ వస్తున్నాను.అలాంటి బిసి(రజక) సామాజిక వర్గానికి చెందిన నేను తిరుపతి నియోజకవర్గంలో జరుగుతున్న తప్పిదాలను అనునిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా ఎత్తిచూపుతుంటే..తానేదో పార్టీకి ద్రోహం చేస్తున్నట్టు కొత్తగా నియమితులైన నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రా రెడ్డి తనను పార్టీ నుండి సస్పెండ్ చేశారు.ఇది ఎంతవరకు న్యాయమో పార్టీ అధినేతగా మీరే ఆలోచించండి. ఒక నియోజకవర్గంలోని మాలాంటి కార్యకర్తలు ఇబ్బందులు పడుతుంటే దానినే కనిపెట్టలేని నీవు..ఇక రాష్ట్రంలో పార్టీని, నాయకులను, కార్యకర్తలను ఎలా కాపాడుతారో అర్థం అయిందని అన్నారు. వైయస్సార్‌కు పరమ భక్తుడైన బొమ్మగుంట రవి అనే తనను బాధ పెడితే..పార్టీ త్వరలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.





## పోలీస్ సేవ పథకం సంపాదించిన అన్నా చెల్లెలు

**పుంగునూరు, మేజర్‌న్యూస్:** పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎటువంటి మెమోలు గానీ చిన్న తప్పులు కానీ చేయకుండా డిఎస్పీగా రిటైర్డ్ అయిన సుకుమార్‌బాబు గతంలో ఏపీ పోలీస్ సేవా పథకం సంపాదిస్తే చెల్లెలు సుకుమారి డిఎస్పీ మహోన్నత సేవా పథకం సంపాదించింది. మన పుంగనూరు నివాసులైన అన్నా చెల్లెలు ఇటువంటి సేవ పథకాలు అందుకోవడంతో పుంగునూరు ప్రజలందరూ వారిని ఎంతో అభినందిస్తున్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

**– నాయుడుపేట ఈఈ శ్రీనివాసులు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** విద్యుత్ సమస్యలను పరిష్కరించే విధంగా ప్రత్యేక గ్రీవెన్స్‌సెల్‌ను నిర్వహించడం జరుగుతుందని నాయుడుపేట విద్యుత్‌శాఖ ఈఈ శ్రీనివాసులు తెలియజేశారు. పట్టణంలోని విద్యుత్ సబ్‌డివిజనల్ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి సబ్ డివిజన్‌ల పరిధిలోని ఆయా సబ్‌స్టేషన్‌ల పరిధిలోని ప్రత్యేక గ్రీవెన్స్‌లను 28వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు, ప్రజలు గ్రీవెన్స్‌లను సద్వినియోగం చేసుకుని విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

## పల్లికొండేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం నిర్వహించిన హుండీల లెక్కింపులో 8 లక్షల 15 వేల 338 రూపాయలు ఆదాయం వచ్చింది.నంది మండపం వద్ద ఆలయ కార్య నిర్వాణాధికారి లత ఆధ్వర్యంలో తిరుపతి డివిజన్ దేవాదాయ శాఖ తనిఖీదారులు పణిరాజశయన పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది.ఉదయం 9 గంటల ప్రారంభమైన హుండీ లెక్కింపు మధ్యాహ్నం మూడు వరకు కొనసాగింది.హుండీలో భక్తులు సమర్పించుకున్న కానుకలను ఆలయ సిబ్బంది లెక్కించారు. ఈ నేపథ్యంలో హుండీల ద్వారా 7,52,706 రూపాయలు,నిత్య అన్నదానం హుండీ ద్వారా 62,632 రూపాయలు రాగా మొత్తం 8,15,338 రూపాయలు ఆలయానికి ఆదాయం వచ్చినట్టు ఈ సందర్భంగా ఆలయ ఈవో లత పేర్కొన్నారు. 60 రోజులు గాను ఈ ఆదాయం వచ్చినట్టు ఆమె చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో నాగలాపురం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రవి,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో దొంగల పడ్డారు జాగ్రత్త



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సిపల్ పరిధిలో నున్న పసుపులేటి నగర్ వీ కే ఎస్ లే అవుట్ నందులో గత రాత్రి దొంగలు ఏసీ అవుట్ కంప్రసర్ దొంగలించుటకు ప్రయత్నించారు. అది విఫలం కావడంతో వారి వెంట తీసుకొచ్చిన సామాగ్రి నీ అక్కడే వదిలి వెళ్లారు.

# యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకుందాం

**జూనియర్ కళాశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ఏర్పాటుకు చర్యలు**

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** దేశ భవిష్యత్తుకు అవసరమైన యువత డ్రగ్స్ బారిన పడకుండా సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో సమర్ధ వంతంగా పని చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి నార్కోటిక్ కమిటీ సమావేశం రెవిన్యూ, విద్యాశాఖ, ఆర్టీసీ, సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తుకు అవసరమైన యువతను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరి మీద కలదన్నారు. ఇందుకు పోలీసు, రెవెన్యూ, విద్యా, ఆర్టీసీ సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఆర్డీఓలు, డిఎస్పిలు సంయుక్తంగా వారి పరిధిలో గల అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలు, కళాశాలలో యువత మత్తు పదార్థాలకు బానిస కావడం ద్వారా ఎదుర్కొనే చట్ట పరమైన అనేక సమస్యల గురించివివరించాలన్నారు. డ్రగ్స్ నియంత్రణకు పని చేసే స్వచ్ఛంద సంస్థలను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలన్నారు. గతంలో ర్యాగింగ్‌ను నియంత్రించేందుకు యాంటీ ర్యాగింగ్ కమిటీలు జూనియర్ కళాశాలలు, కళాశాలలో పనిచేసేవని ఆ విధంగానే యాంటీ డ్రగ్స్‌కమిటీలు ఏర్పాటు కావాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంఈఓలు, పోలీస్ శాఖ సమన్వయంతో ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ప్రధానంగా హైస్కూల్ విద్యనభ్యసించి విద్యార్థులకు ఈ అంశంపై అవగాహన పెంచాలన్నారు. విద్యా సంవత్సరం ఏప్రిల్‌లో ముగుస్తున్నప్పటికీ హై స్కూల్స్‌లో చదివే విద్యార్థు ల్లో ఉత్సాహంగా ఉన్న విద్యార్థులతో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలన్నారు. చదువుకునే విద్యార్థులు ఇంటిలో కంటే ఎక్కువ సమయం హైస్కూల్స్, జూనియర్ కాలేజీలు కళాశాలలోనే ఉంటారని విద్యార్థుల ప్రవర్తన వారి నడవడికపై కళాశాలల యాజమాన్యాలు కూడా నిశితంగా పరిశీలించాలన్నారు. చిత్తూరు జిల్లాకు సరిహద్దుగా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు ఉండడంతో ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ జిల్లాకు సరఫరా అయ్యే అవకాశాలు ఉన్నందున ఆర్టీసీ అధికారులు చెన్నై, బెంగళూరు నుండి వచ్చే ఆర్‌టీసి బస్సుల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు పోలీస్ శాఖకు ప్రజలు సహకారం కూడా అవసరమని, చిన్న పిల్లలకు కూడా చాక్లెట్స్ రూపంలో మత్తుకు బానిసలను చేసే అవకాశం కలదని, తల్లిదండ్రులు ఈ విషయంలో ఎంతో జాగ్రత్త వహించాలన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని అందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1972 కలదని లేదా సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందివ్వాలని తెలిపారు. జిల్లాలో డ్రగ్స్ నియంత్రణకు రానున్న 45 రోజుల్లో జిల్లా యంత్రాంగంతో పోలీస్ శాఖ సంయుక్తంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు వెళ్తామన్నారు. వేసవి సెలవులు రాక మునుపే హైస్కూల్ స్థాయిలో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. జూనియర్ కాలేజీలకు, కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు తప్పక చేయాలని, ఈ కమిటీలు చురుగ్గా వ్యవహా రించడం ద్వారా ప్రధానంగా యువత డ్రగ్స్ బారి నుండి కాపాడు కునేందు కు మార్గం ఏర్పడుతుందన్నారు. మందుల షాపుల్లో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేనిదే మందులు ఇవ్వరాదనే విషయంలో సంబంధితశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఈనెల 21న మందుల షాపుల్లో విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ వారిచే దాడులు కూడా నిర్వహించామని, మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసు కుంటామన్నారు. మన చుట్టూ ఏమి జరిగినా మనకు సంబంధం లేదను కోకుండా మీ చుట్టుపక్కల ఇందుకు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్న టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందివ్వాలన్నారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సుధారాణి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారి శ్రీనివాస్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొనగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలమనేరు, కుప్పం, నగరి ఆర్డీఓ, డీఎస్పీలు పాల్గొన్నారు.

# పంట సంజీవనితో భూగర్భ జలాలు పెంపు

**పంట సంజీవిని ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఆదిమూలం**

**స్కూల్ కాంపౌండ్ నిర్మాణంలో జాప్యంపై ఎమ్మెల్యే ఆగ్రహం**

**వెలుగు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష**

**పిచ్చాటూరు, మేజర్‌న్యూస్:** రైతులకు ఉచితంగా పంట సంజీవిని(ఫార్మ్ ఫాండ్) నిర్మించి ఇవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెంపునకు ప్రభుత్వం కృషి చేస్తుందని




ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు. శనివారం ఉదయం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే పంట సంజీవని పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని రైతులు పంట సంజీవని త్రవ్వ కోవడానికి ముందుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. వీటిని రైతు పొలంలో నిర్మించుకోవడం వల్ల భూగర్భ జలాల పెరిగి చుట్టు ప్రక్కల ఉన్న బోరుబావుల్లో నీరు ఇంకి పోకుండా ఉంటుందని, పొలంలోని పండ్లు, పువ్వులు, కూరగాయల మొక్కలకు నీరు అందించవచ్చని, అలాగే పంటకు పురుగు మందులు స్ప్రే చేయడానికి, పశువులు దాహం తీర్చడానికి ఫార్మ్‌ఫాండ్‌లోని నీరు ఉపయోగపడుతుందన్నారు. ఇన్ని ఉపయోగాలు ఉన్న పంట సంజీవని కుంటలను ప్రభుత్వం కచ్చితంగా నిర్మించి ఇస్తుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అంతకుముందు పిచ్చాటూరు జడ్పీ హైస్కూల్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ గోడను ఎమ్మెల్యే పరిశీలించి, పనులు అర్ధాంతరంగా ఆగిపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కీలపూడి గ్రామానికి చెందిన మురికి నీరు పాఠశాల ఆవరణలో వదలడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మురికి నీరును కాలువ ద్వారా అరణియార్ వైపుకు మళ్లించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. చివరగా వెలుగు కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకొని అధికారులు, సిబ్బందితో సమీక్షించి, మహిళల అభ్యున్నతికి కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీడీ డీ.సరిత, ఎంపీడీఓ మహమ్మద్ రఫీ, తహశీల్దారు టీ.వీ. సుబ్రమణ్యం, ఏఎంసి మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, ఆయకట్టు సంఘం అధ్యక్షులు రవి రెడ్డి, పద్దు రాజు, ఏపీఓ నాగభూషణమ్మ, ఏపీఎం చంద్రకళ, నేతలు వాసు రెడ్డి, రామచంద్ర రాజు, చిన్న, డిల్లీ బాబు, రవి పాల్గొన్నారు.

# కాయ్.. రాజా కాయ్..

(మొదటిపేజీ తరువాయి)

బార్ అండ్ రెస్టారెంట్లలో భారీ ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు. ప్రతిరోజు క్రికెట్ మ్యాచ్ 7:30కు ప్రారంభమై రాత్రి 11 గంటల వరకు కొనసాగే అవకాశం ఉంది. దీంతో క్రికెట్ అభిమానులతో హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, హౌస్ ఫుల్ అయ్యే అవకాశం ఉంది. క్రికెట్ బెట్టింగ్‌లు కాసే వారికి ఇది ఒక సీజన్ లాగా చెప్పవచ్చు.

**క్రికెట్ పందేల వైపు యువత ఆసక్తి...** క్రికెట్ పందేల వైపు యువతే ఎక్కువగా ఆసక్తి చూపుతోంది. కళాశాల విద్యార్థులు మొబైల్‌యాప్‌ల ద్వారా అత్యధికంగా పందేలు కాస్తున్నారు. మొబైలు, ల్యాప్టాప్లు, బంగారు చైన్లు, బైకులు, కార్లు అప్పులు తీసుకుని పందేలు కాస్తున్నారు. చివరకు జీవితాలనే నాశనం చేసుకుంటున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు పర్యవేక్షిస్తూ బెట్టింగ్ మాయలో చిక్కుకోకుండా చూడాలని పలువురు మేధావులు సూచిస్తున్నారు. మ్యాచ్ లు జరుగుతున్నప్పుడు. ఫోన్లతో పిల్లలు ఏమి చేస్తున్నారో గమనించాలని వస్తువులు కనిపించకపోయినా, ఒత్తిడికి, ఆందోళనకు గురవుతున్నా పెద్దలు అప్రమత్తమవ్వాలని హెచ్చరిస్తున్నాము. ఏదిఏమైనా మే 25 వరకు తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలంటున్నారు.

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో తిరుపతి, శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, నాయుడుపేట, గూడూరు, సూళ్లూరుపేట, శ్రీసిటీ, చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, కుప్పం పాకాల భాకరాపేట,కల్లూరు చిన్నగొట్టిగల్లు తదితరుల ప్రాంతాలలో క్రికెట్ బెట్టింగ్‌లు కొనసాగే అవకాశం ఉంది. అంతేకాకుండా ఇప్పుడు ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లు రావడంతో యువత, క్రికెట్ అభిమానులు, క్రీడాకారులు క్రికెట్ బెట్టింగ్లు పట్ల ఆసక్తి చూపుతున్నారని తెలుస్తోంది.

### ఈ సారైనా డబ్బు సంపాదించాలనే అత్యాశతో ఉన్నారు

ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా, క్రికెట్ కోసం యాప్‌లు వచ్చాయి. దీంతో ఫోన్ ద్వారా నేరుగా బెట్టింగ్లు సాగుతున్నాయి. బెట్టింగ్ నిర్వ హించేవారు సదరు యాప్స్ వివరాలు ముందుగా తెలియజేస్తారు. పందేలు కాసేవారి నుంచి ముందుగా కొంత నగదును యూపీఐ విధానంలో అడ్వాన్స్ రూపంలో వసూలు చేస్తారు. నగదు ఎవరికి పంపుతున్నారో తెలి యకుండా మాఫియా జాగ్రత్తలు తీసుకుంటోంది. యాప్ లు నిర్వహించేది ఎవరు.. వారు ఎక్కడ ఉంటా రన్న సమాచారం కూడా బంపటకు రానివ్వరు. నగదు జమయ్యాక మ్యాచ్ ప్రారంభం నుంచి చివరి వర కు బెట్టింగ్కు అవకాశం కల్పిస్తారు.

**క్రికెట్ బెట్టింగ్‌లతో చిద్ర మవుతున్న యువత బతుకులు...** మే 25వ తేదీ వరకు ఐపీఎల్ 18 సీజన్ క్రికెట్ మ్యాచ్లు జరిగే అవకాశం ఉన్నందున యువత క్రికెట్ బెట్టింగ్ల వైపు ఆసక్తి చూపే అవకాశం ఉందని పలువురు క్రికెట్ అభిమానులు చెబుతున్నారు. వేలకువేలు, లక్షలకులక్షలు ఓవర్‌కు ఎన్ని పురుగులు తీస్తారు. బాలు బాలుకు ఎన్ని పరుగులు తీస్తారు వంటి పందాలు కాస్తుంటారు. దీంతో చేతుల్లో ఉన్న డబ్బులు పోగొట్టుకొని లక్షలకు లక్షలు అప్పులు చేసి అటు తల్లిదండ్రులకు తెలియకుండా అధిక వడ్డీలకు లోన్ యాప్ లలో డబ్బులు తీసుకుని సకాలంలో చెల్లించలేక బలవన్మ మరణాలకు పాల్పడుతున్న సంఘటనలు ఇప్పటికే చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అనేకం చోటు చేసుకున్నాయి.

**పోలీసులు నిఘా పెట్టండి...** ముఖ్యంగా లాడ్జిలలో, హోటళ్లలో బార్ అండ్ రెస్టారెంట్లలో, సోషల్ కల్చరల్ క్లబ్బులులలో క్రికెట్ బెట్టింగులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే క్రికెట్ బుకీలు కొంతమంది ఎవరికి అనుమానం రాకుండా గదులను వేలకు వేలు పెట్టి అద్దెకు తీసుకొని క్రికెట్ బెట్టింగ్లు ప్రారంభించినట్లు సమాచారం. కావున తిరుపతి చిత్తూరు జిల్లా పోలీసులు అప్రమత్తమై క్రికెట్ బెట్టింగులను నివారించి యువత బెట్టింగుల వల్ల బలవన్మరణాలకు పాల్పడకుండా కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అటు చిత్తూరు, ఇటు తిరుపతి జిల్లా వాసులు కోరుతున్నారు.

### ఎవరైనా క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

**తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు**



ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా క్రికెట్ బెట్టింగ్ పాల్పడుతున్న వారిపై ప్రత్యేక నిఘా పెడుతున్నాం. గతంలో బెట్టింగులకు పాల్పడిన పాతనేరస్తుల వివరాలను సేకరిస్తున్నాం. ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్‌కు పాల్పడినా, గుంపులు గుంపులుగా కూర్చుని సెల్ చూస్తూ బెట్టింగ్స్ వేస్తున్న అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము. కుటుంబ సభ్యులు తమ బిడ్డలు కానీ, తమ భర్తలు కానీ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్నారని సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వచ్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చు.

**క్రికెట్ బెట్టింగ్ వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి...**

అంతేకాకుండా క్రికెట్ బెట్టింగ్‌లో డబ్బులు పోగొట్టుకుని అనేక మంది సూసైడ్ చేసుకుంటున్నారని తల్లిదండ్రులు గుర్తించాలి. క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న వారు సమాచారం ఎవరిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. డయల్ 100/112 80999 99977కు సమాచారం అందించవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## దివ్యాంగులకు మెగా సదరం క్యాంప్ నిర్వహణ

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం లోని దివ్యాంగుల కొరకు మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ఏరియా ఆసుపత్రిలో ఈ నెల 21, 22 వ తేదీలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మెగా సదరం క్యాంప్ నిర్వహణలో భాగంగా రెండో రోజైన శనివారం క్యాంప్ నిర్వహణ ను ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుప్పం నియోజక వర్గంలోని దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ల నిమిత్తం నమోదు చేసుకున్న వారికి వివిధ నియోజకవర్గాల ఆస్పత్రులలో స్లాట్ లు రావడంతో దివ్యాంగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేదని, ఈ విషయాలన్నింటినీ పరిగణన లోనికి తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజక వర్గానికి చెందినదివ్యాంగులకు రెండు రోజుల పాటు మెగా సదరం క్యాంప్ నిర్వహణకు ఆదేశాలు ఇచ్చారన్నారు. దాదాపుగా రెండు రోజులు పాటు జరిగిన మెగా సదరం క్యాంప్ ను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ మెగా క్యాంపులో పాల్గొన్న వారందరికీ అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాలా చక్కగా మెగా సదరం క్యాంప్ ను నిర్వహించడంజరిగిందన్నారు. ఈ క్యాంపు ను విజయవంతం గా నిర్వహించడంలో భాగస్వాములైన అందరినీ అభినందిస్తున్నానన్నారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులకు ఈ ప్రభుత్వ%శీ% అండగా ఉంటుందన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలు ఏ మాత్రం ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి నిరంతరం ఆలోచిస్తారనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు, సభ్యులు కన్నన్, బెండనకుప్పం బాబు, రాజారామ్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, కౌన్సిలర్ సోము, శివ దేవర్, తదితర నాయకులతోపాటు కుప్పం పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు, డి.ఎస్.పి పార్థసారథి, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

## బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు



**పూతలపట్టు మేజర్ న్యూస్ :** పూతలపట్టు పరిధిలో ఎవరైనా బెట్టింగ్ లో పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మార్చి నెల 23 వ తేదీ నుంచి ఐపీఎల్ మొదలగు నేపథ్యంలో పూతలపట్టు పరిధిలో ఎవరైనా బెట్టింగ్ నిర్వహిస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తామని సిఐ కృష్ణమోహన్ హెచ్చరించారు

## అంబేద్కర్, మంద కృష్ణ మాదిగ విగ్రహాలకు పాలాభిషేకం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, శ్రీకాళహస్తి ఎమ్మార్పీఎస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో ఎస్సీ వర్గీకరణను సాధించిన మంద కృష్ణ మాదిగకి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబేద్కర్ మరియు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు కూడా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాజా మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణలో ముఖ్య పాత్ర పోషించిన దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొని ఒకరికి గాయాలు

**రొంపిచెర్ల- మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొని ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన తిరుపతి - మదనపల్లి జాతీయ రహదారి లోని రొంపిచెర్ల క్రాస్ రోడ్డుకు సమీపంలో శనివారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి... తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం, జంగా వాండ్ల పల్లి గ్రామపంచాయతీ చినిగేపల్లి కి చెందిన మేస్త్రి నాగరాజ (45) చిన్నగొట్టిగల్లు లో పని ముగించుకొని పనికి వచ్చిన కూలిని రొంపిచెర్ల క్రాస్ లోని ఇంటికి వదిలి వచ్చేందుకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా గాలివీడు నుంచి గూడూరు కి వెళ్తున్న లారీ గంగా ధాబా ఎదురుగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుడు నాగరాజ తలకు బలమైన గాయం అయింది. దీంతో 108కు సమాచారం ఇవ్వడంతో రొంపిచెర్లకు చెందిన 108 వాహనంలో చికిత్స కోసం చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్కూటర్ వెనుక ఉన్న కూలీ కి ఎలాంటి గాయాలు అవలేదు. రొంపిచెర్ల పోలీసులు సంఘటన స్థలాన్ని సందర్శించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.





## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం టైమ్ మార్పు

**ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్, రెవెన్యూ డివిజన్, మండల కేంద్రంలో జరుగుచున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఇక నుండి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహణ జిల్లా కలెక్టర్ డా వెంకటేశ్వర్ ఎస్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రతి సోమవారం జిల్లా కేంద్రం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు రెవిన్యూ డివిజన్ , మండల కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఈ నెల 24 వ తేదీ నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎండ తీవ్రత ఎక్కువగా వున్న కారణంగా ప్రజల సౌకర్యార్థం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కలెక్టరేట్ తో పాటుగా డివిజన్, మండలాల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిస్కార వేదిక లో ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి సద్వినియోగం చేసుకోగలరని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు అందరు కలెక్టరేట్ నందు నిర్వహించే పీజీ ఆర్ ఎస్ కార్యక్రమానికి, అలాగే డివిజన్, మండల కేంద్రాల్లో పీజీఆర్ఎస్ కు సంబంధిత అన్ని శాఖల అధికారులు ఈ నెల మార్చి 24 వ తేది నుండి ప్రతి సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఒరిగిన విద్యుత్ సంభం.. పొంచి ఉన్న ప్రమాదం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఒరిగిన విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు ఏ విద్యుత్ స్తంభం పడి ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే మండలం లోని పునబాక గ్రామానికి చెందిన విద్యా కమిటీ చైర్మన్ తొన్నాటి కుమార్ గాంధీ ఇంటిపై స్తం భాలు కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న అధికారులు కన్నెత్తి చూడటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు మండల విద్యుత్ శాఖ అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని వారు బోరున విలపిస్తున్నారు. విద్యుత్ స్తంభా లు ఒరిగిపోవటంతో తీగలు చేతికి అందే లా వేలాడుతున్నా యని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యుత్ స్థాయి అధికారులు స్పందించి మాకు తగు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.



## వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని కుప్పం బాదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బొప్పరాజు పల్లి గ్రామంలో 104 ఆరోగ్య సేవల కార్యక్రమంలో భాగంగా కుప్పం బాదురు ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తేజస్విని ఆధ్వర్యంలో వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగు తున్నందువలన వడదెబ్బ



తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వృద్ధులు పెద్దలు పిల్లలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో తిరగ కుండా ఇంటి పట్టునే ఉండాలని అన్నారు. ఏమైనా పనులుంటే ఉదయం 10 నుండి 11 గంల లోపే చూసుకోవాలని బయటికి వెళ్ళాల్సి వస్తే గొడుగు, టోపి, తలపాగా వంటివి తలకు రక్షణ గా ధరించాలని తెలిపారు. మంచి నీళ్ళు, ఉప్పు కలిపిన మజ్జిగ, ఓ ఆర్ ఎస్ పానీయం వంటివి అధికంగా తీసుకోవాలని తెలిపారు. మాంసాహారం తగ్గించి శాఖాహారం అధికంగా తీసుకోవాలన్నారు. పుచ్చకాయలు, దోస కాయలు వంటి శరీరానికి చలువ చేసే పండ్లు తో బాటు పండ్ల రసాలు తీసుకుంటే మంచిదన్నారు. పలుచటి కాటన్ దుస్తులు ధరించాలని తెలిపారు. నీరసం, కళ్ళు తిరగడం, తల నొప్పి, వాంతులు వంటి వడ దెబ్బ లక్షణాలు ఉంటే వారిని చల్లటి ప్రదేశం లో ఉంచి ప్రథమ చికిత్స చేసిన తరువాత వారిని వీలైనంత తొందరగా దగ్గర లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ప్రతినిత్యం సచివాలయాల్లోనూ గ్రామాల్లోనూ ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కమార్, సుబ్బలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## రహదారి ఆక్రమణ సమస్యకు పరిష్కారం దొరికేనా

**- అధికారుల కోసం ఎదురు చూసి ఉసూరుమన్న గ్రామస్తులు....**



బంగారుపాళ్యం, మేజర్ న్యూస్: :బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో కొందరు ప్రైవేటు వ్యక్తులు రహదారిని ఆక్రమించి అక్రమ కంచ నిర్మించిన విషయమై గత మూడు నెలలుగా విరుపాక్షపురం గ్రామస్తులు పోరాటం చేస్తూనే ఉన్నారు. పలుమార్లు కలెక్టర్ ను కలిసినప్పటికీ ఫలితం లేకపోయింది. పత్రికలలో వరుస కథనాలు రావడంతో మండల అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు అందించి అక్రమ కంచెను తొలగించాలని పలుమార్లు హెచ్చరించడం జరిగింది. అక్రమ కంచ తొలగింపునకు నోటీసులు అందజేసిన, చర్యలు తీసుకునేందుకు సిద్ధమైన ఇద్దరు గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీ కావడంతో గ్రామస్తులకు పలు అనుమానాలు కలుగుతున్నాయి. రాజకీయ ఒత్తిడిలు అధికమైనందునే రహదారి ఆక్రమణ స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. చివరకు పిజిఆర్ఎస్ ఫిర్యాదు మేరకు శనివారం పలమనేరు ఆర్డిఓ క్షేత్ర పర్యటనకు వస్తారని తెలుపగా, ఉదయం నుంచి గ్రామస్తులు ఎదురుచూసి చూసి చివరకు రాకపోవడంతో నిరాశ చెందారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకొని గ్రామానికి అక్రమ కంచెను తొలగించి గ్రామానికి న్యాయం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## పి 4 గ్రామసభ లో పాల్గొన్న దేవారెడ్డి

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బంగారం పేట పంచాయతీ కార్యాలయం నందు పి 4 గ్రామసభ సర్పంచ్ దేవా రెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర 2047 దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాజంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి %ా%4 మోడల్ ప్రభుత్వ దాతల ప్రజల భాగస్వామ్యం ద్వారా టాప్ టెన్ తెలుగు ప్రవాసులు మరియు అధిక సంపన్న వ్యక్తుల హెచ్ ఎన్ ఐ సహకారంతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ సమావేశంలో గ్రామంలో మరియు గ్రామానికి సంబంధించి ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి సంపన్నమైన వారు దాతల సహకారంతో గ్రామంలోని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడే దానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట ఒబ్బు కిషోర, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేష్, మహిళా పోలీస్ మోహన కుమారి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

